క్లుప్తంగా

పుస్తకాలే మంచి స్నేహితులని గుర్తించాలి


బహుమతులు అందజేస్తున్న మాడుగుల గ్రంథాలయం కార్యదర్శి సంజీవరావు

మునగపాక : విద్యార్థులు ఏకాగ్రతతో చదువుకుంటే మంచి ఫలితాలు సాధించవచ్చని మాడుగుల గ్రంథాలయం కార్యదర్శి యల్లపు సంజీవరావు అన్నారు. పోటీ పరీక్షల్లో రాణించాలంటే లక్ష్యం అవసరమన్నారు. మా ఊళ్లో గ్రంథాలయం ఆధ్వర్యంలో కొద్ది రోజులుగా విద్యార్థులకు చదవడం,రాయడంపై మరింత అవగాహన కల్పించేందుకు ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు. శిక్షణలో మంచి ప్రతిభ చూపిన విద్యార్థులకు ఆదివారం బహుమతులు అందజేశారు. పుస్తకాలే మనకు మంచి స్నేహితులుగా గుర్తించాలని, అలాగే చదువులో ఆసక్తి చూపాలని సంజీవరావు సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుడు ఏవీఎస్ మూర్తి, విశ్రాంత ఉపాధ్యాయుడు దక్షిణామూర్తి పాల్గొన్నారు.

జైభారత్ రాష్ట్ర కమిటీకి ఎంపిక


బి.వి.వి. సత్యనారాయణ

ఎస్.రాయవరం : జై భారత్ బీసీ పోరాట వేదిక రాష్ట్ర కార్యవర్గంలో చోటు దక్కిందని మండలంలో కొరుప్రోలు గ్రామానికి చెందిన బి.వి.వి సత్యనారాయణ తెలిపారు. ఆదివారం విజయవాడలో జరిగిన జై భారత్ జాతీయ కార్యదర్శి, విజయవిహారం సంపాదకులు రమణమూర్తి ఈ కమిటీని ప్రతిపాదించగా, కమిటీ ప్రతిపాదన మేరకు తాను సభ్యునిగా ఎంపికైనట్టు చెప్పారు. ఈమేరకు బీసీ సంఘ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

ఎముకల దృఢత్వానికి పోషకాహారం అవసరం

మునగపాక : నాగులాపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్లో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన వచ్చింది. అనకాపల్లి పద్మావతి ఆర్థోపెడిక్ సెంటర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శిబిరానికి డాక్టర్ ఆళ్ల వసంత్‌కుమార్ వైద్య పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా వసంతకుమార్ మాట్లాడుతూ ఎముకలు దృఢంగా ఉండాలంటే పోషక విలువలతో కూడిన ఆహారం తీసుకోవాలన్నారు. శిబిరాన్ని హైస్కూల్ హెచ్‌ఎం లక్ష్మీనారాయణ ప్రారంభించారు. శిబిరానికి 124 మంది రోగులు హాజరుకాగా వారికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు.

రబీ వరి కోతల్లో రైతులు బిజీ

రాంబిల్లి : మండలంలో పలు గ్రామాల్లో రబీ వరి కోత పనులు జరుగుతున్నాయి. రజాల అగ్రహారం, మర్రిపాలెం, దిమిలి, రజాల, కుమ్మరాపల్లి తదితర గ్రామాల్లో సుమారు 2700 ఎకరాల్లో ఈ ఏడాది రైతులు రబీ సీజన్‌కు సంబంధించి వరి పంటను సాగు చేసారు. శారద నదిలో పుష్కలంగా సాగునీరు ప్రవహించడంతో సాగునీటి ఇబ్బందులు తప్పాయి. అయితే గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది దిగుబడులు తగ్గినట్లు పలువురు రైతులు తెలిపారు.

పకడ్బందీగా 5వ తరగతి ప్రవేశపరీక్ష


పరీక్షకు పాఠశాలలోకి వెళ్తున్న విద్యార్థులు

అనకాపల్లిటౌన్: స్థానిక మహాత్మా జ్యోతిరావు పూలే బీసీ సంక్షేమ గురుకుల పాఠశాలలో ఆదివారం ఐదో తరగతి ప్రవేశ పరీక్ష పకడ్బందీగా జరిగింది. విశాఖ ఉమ్మడి జిల్లా నర్సీపట్నం, చోడవరం, తాణాం, సింహాచలం, పెద్దనరవ, అమృతపురం నుంచి పరీక్షకు పెద్ద ఎత్తున విద్యార్థులు హాజరయ్యారు.

ఆకట్టుకున్న భగవద్గీత శ్లోకాలు

అనకాపల్లిటౌన్: స్థానిక వివేకానంద చారిటబుల్ ట్రస్టు హాలులో ఆదివారం రాత్రి జరిగిన పద్యకవితా సదస్సు జరిగింది. సదస్సులో పలువురు భగవద్గీత శ్లోకాలు ఆకట్టుకున్నాయి. అంతకుముందు ఈ కార్యక్రమానికి హాజరైన ఎంపీ సత్యవతి దంపతులు సదస్సు సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర పద్యకవితా సదస్సు జిల్లా అధ్యక్షుడు ఎం. వెంకటేశ్వరరావు, రాష్ట్ర అధ్యక్షుడు కె.కోటారావు తదితరులు పాల్గొన్నారు.

సచివాలయ కన్వీనర్లు, గృహసారథుల పాత్ర కీలకం

- ఊరూరా పండగలా 'జగనన్నే మా భవిష్యత్తు' కార్యక్రమం


ప్రజామద్దతు పుస్తకాలు, ఇతర మెటీరియల్ అందజేస్తున్న వీసం


నునపర్తిలో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం


మునగపాకలో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో ప్రచారం చేస్తున్న దృశ్యం


బి.కె.పల్లిలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమంలో నాయకులు


రేవుపోలవరం గ్రామంలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం


గోకివాడలో మా నమ్మకం నువ్వే జగన్

నక్కపల్లి : మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమంలో గృహసారథులు, సచివాలయ కన్వీనర్ల పాత్ర కీలకమని రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ విశాఖ దక్షిణ నియోజకవర్గ ఎన్నికల పరిశీలకుడు వీసం రామకృష్ణ అన్నారు. ఆదివారం ఆయన పలు గ్రామాలకు చెందిన సచివాలయ కన్వీనర్లు, గృహసారథులకు మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమానికి సంబంధించి ప్రజా మద్దతు పుస్తకాలు, ఇళ్లకు అతికించే స్టిక్కర్లు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలో ఈ కార్యక్రమం ఉపమాక నుంచి ఎమ్మెల్యే గొల్ల బాబూరావు లాంఛనంగా ప్రారంభించడం జరిగిందన్నారు. గ్రామాల్లో పార్టీ నియమించిన సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు ఇంటింటికి వెళ్లి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం నుంచి వారికి అందుతున్న వివరాలు తెలుసుకోవడంతో పాటు, వారికి ప్రభుత్వ మద్దతు ఇస్తున్నట్టుగా ప్రజామద్దతు పుస్తకంలో వారి వివరాలు ఫోన్ నంబరు నమోదు చేయాలన్నారు. టోల్‌ఫ్రీ నంబరుకు లబ్ధిదారుల తో ఫోన్ చేయించాలన్నారు. జగనన్నే మా భవిష్యత్తు, మా నమ్మకం నువ్వే జగనన్న అనే స్టిక్కర్లను వారి అనుమతితో ఇళ్లకు అతికించాలన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంతో పాటు, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను మరింతగా ప్రజలకు వివరించే బాధ్యత గృహ సారథులదేనన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ స్టూడెంట్ విభాగం జిల్లా అధ్యక్షుడు కొప్పిశెట్టి హరిబాబు, వెదుళ్లపాలెం సర్పంచ్ వెదుళ్ల రమణ, సచివాలయ కన్వీనర్ వెదుళ్ల పాపారావు ఉప సర్పంచ్ వీసం రాజు, పార్టీ నాయకులు మనబాల తాతారావు, అల్లాడ కొండ, దేవవరపు వెంకటసత్తియ్య, బంగార్రాజు పాల్గొన్నారు.

జగనన్నకు అండగా నిలవాలి

అచ్యుతాపురం(అనకాపల్లి): అచ్యుతాపురం మండలంలోని నునపర్తి గ్రామంలో ఆదివారం మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ చుక్కా అనురాధ ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల గురించి ఆరా తీశారు. భవిష్యత్తులో సంక్షేమ రాజ్యం నడవాలంటే జగనన్నకు అండగా నిలవాలని కోరారు. ప్రజల అభిమతం తెలుసుకునే ప్రయత్నం చేశారు. ఈ కార్యక్రమంలో మండల బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షుడు గొంప నరసింహనాయుడు, యాక అప్పలరాజు, రెడ్డి నరసింగరావు, యాక రాజు, వీరునాయుడు పాల్గొన్నారు.

రావిపాలెం గ్రామంలో...

అచ్యుతాపురం మండలం రావిపాలెం గ్రామంలో ఆదివారం మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం నిర్వహించారు. జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు నర్మాల కుమార్ ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. సచివాలయం కన్వీనర్ గొర్లె ప్రసన్నకుమార్, గండి శ్రీదేవి, నేతల శ్రీను, తమరాల సన్యాసిరావు, గండి అప్పారావు,గృహ సారథులు, వలంటీర్లు పాల్గొన్నారు.

గుడివాడలో నేడు..

ఎస్.రాయవరం: గుడివాడ గ్రామంలో మా నమ్మకం నువ్వే జగన్ ,జగనన్నే మా భవిష్యత కార్యక్రమం సోమవారం నిర్వహించనున్నట్టు వైఎస్సార్‌సీపీ మండల పార్టీ అధ్యక్షులుకొణతాల శ్రీనివాసరావు తెలిపారు. ఉదయం 9.30 గంటలకు గ్రామంలో పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబూరావు సమక్షంలో పలుగృహాలను సందర్శిస్తామన్నారు.ఈ కార్యక్రమానికి సర్పంచ్‌లు,ఎంపీటీసీలు, వైఎస్సార్ సీపీ శ్రేణులు పెద్ద ఎత్తున హాజరు కావాలని తెలిపారు.

కోటవురట్ల: బి.కె.పల్లి గ్రామంలో ఎంపీటీసీ పెట్ల రాంబాబు, మాజీ ఉప సర్పంచ్ పెట్ల వెంకటరమణల ఆధ్వర్యంలో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం శనివారం రాత్రి నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి సీఎం జగన్ పాలన, సంక్షేమ పథకాల అమలు, చేకూరుతున్న లబ్ధిపై ప్రశ్నలు వేసి వివరాలు నమోదు చేశారు. అనంతరం వారి అనుమతితో ఇంటి గోడలపై స్టిక్కర్లు అంటించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకుడు సోలో రమణతో పాటు యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

అర్హులందరికీ పథకాల మంజూరే లక్ష్యం

మునగపాక : మునగపాకలో సచివాలయాల మండల కన్వీనర్ పాలిమేర గణేష్ ఆధ్వర్యంలో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. గత ప్రభుత్వానికి , నేటి ప్రభుత్వానికి మధ్య తేడా గుర్తించి రానున్న ఎన్నికల్లో జగన్‌మోహన్‌రెడ్డికి మరో అవకాశం ఇవ్వాలని ప్రచారం చేశారు. అలాగే 5 ప్రశ్నలకు సంబంధించి ప్రజల నుంచి సమాధానాలు నమోదు చేసి మిస్డ్‌కాల్స్ ఇప్పించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా సీఎం జగన్‌మోహన్ రెడ్డి పాలన సాగుతుందన్నారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఆడారి అచ్చియ్యనాయుడు, పార్టీ నేతలు రామ్మోహనరావు,పిల్లి అప్పారావు, ఆడారి కాశీబాబు పాల్గొన్నారు.

మత్స్యకారుల బతుకుల్లో వెలుగు

ఎస్.రాయవరం : ప్రతి ఇంటికి జగనన్న పథకం వచ్చిందా తల్లి అంటూ మరళా జగనన్న పై నమ్మకం ఉంచుతారా...అని పలు గ్రామాల్లో వైఎస్సార్ సీపీ నాయకులు లబ్ధిదారులతో ముచ్చటించారు. రేవుపోలవరం, తిమ్మాపురం, పెదగుమ్ములూరు గ్రామాల్లో ఆదివారం మా నమ్మకం నువ్వే జగనన్న, జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం నిర్వహించారు. మత్స్యకార గ్రామం రేవు పోలవరం గ్రామంలో వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు ,గ్రామ ఉపసర్పంచ్, సచివాలయ కన్వీనర్ చోడిపల్లి గోవిందు వైఎస్సార్ సీపీ నాయకులతో కలిసి పలు గృహాలను సందర్శించారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి వచ్చాక మత్స్యకార కుటుంబాల్లో మార్పులు వచ్చాయా..లేదా అని అడిగి తెలుసుకున్నారు.

మత్స్యకారులకు వేట నిషేధ కాలంలో రూ.10 వేలుతో పాటు డ్రాక్వా రుణమాఫీ, బీసీ కులాలకు చేయూత రూ. 18,500, అమ్మ ఒడి తదితర పథకాలు మా కుటుంబాల్లో వెలుగులు నింపాయని సమాధానం వచ్చింది. జగనన్న ప్రభుత్వ పథకాలు నేరుగా తమకు చేరుతున్నాయన్నారు. తిమ్మాపురం ,పెదగుమ్ములూరు గ్రామాల్లో కూడా జగనన్నే మా భవిష్యత్ కార్యాక్రమాలు నిర్వహించి పలుగృహాలను సందర్శించి ఇంటి యజమాని అనుమతితో జగనన్న స్టిక్కర్లు అతికించారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు చింతలపూడి మణిరాజు, వెలగా శ్రీను, మందగుదుల వెంకటరమణ, దారబోయిన రమణ, గృహ సారథులు జామి అప్పలరాజు, ఎరిపల్లి రమణ, మైలపల్లి శ్రీణు, దుంగా అప్పలరాజు పాల్గొన్నారు.

ఊరూరా ఉత్సాహంగా...

రాంబిల్లి: మండలంలో పలు గ్రామాల్లో ఆదివారం మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లు , గృహసారథులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. సంక్షేమ పథకాలతో లబ్ధి పొందుతున్న వారు సీఎం వై.ఎస్.జగన్‌పై తమ నమ్మకాన్ని వ్యక్తం చేస్తున్నారు.

మళ్లీ జగనన్నే సీఎం కావాలి

పాయకరావుపేట : రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై గ్రామాల్లో నాయకులు, సచివాలయ కన్వీనర్లు ముమ్మరంగా ప్రచారం సాగిస్తున్నారు. నువ్వే మా నమ్మకం జగన్, జగనన్నే మాభవిష్యత్తు అనే కార్యక్రమంలో భాగంగా ఆదివారం కేశవరం గ్రామంలో ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు అందే విధానం, వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. అర్హులందరికీ పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అమలు చేయడమే ప్రభుత్వ లక్ష్యమంటూ గ్రామస్తులకు, లబ్ధిదారులకు అవగాహన కల్పిస్తున్నారు. రానున్న ఎన్నికల్లో కూడా జగన్‌మోహన్‌రెడ్డినే ముఖ్యమంత్రి చేయాలని లబ్ధిదారులను, ప్రజలను కోరుతున్నారు. అనంతరం లబ్ధిదారుల అభిప్రాయం మేరకు జగన్‌మోహన్ రెడ్డి ఫొటోతో వున్న స్టిక్కర్లను డోర్‌లకు అతికించారు. కార్యక్రమంలో సర్పంచ్ మేడిశెట్టి రామగోవిందు, సచివాలయ మండల కన్వీనరు బొలిశెట్టి శ్రీను, కాకడ కృష్ణ, కన్వీనర్లు, గృహసారథులు పాల్గొన్నారు.

మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన


వైద్య శిబిరంలో పాల్గొన్న ఎంవీఆర్ అధినేత వెంకటేశ్వరరావు

కోటవురట్ల : సేవ చేయడంలో అంతులేని సంతృప్తి ఉందని ఎంవీఆర్ చారిటీస్ అధినేత ముత్యాల వెంకటేశ్వరరావు అన్నారు. రాజుపేటలో సర్పంచ్ బొడ్డేటి వెంకటరమణ ఆధ్వర్యంలో ఎంవీఆర్ చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో ఉచిత మెగా వైద్య శిబిరం ఆదివారం నిర్వహించారు. విశాఖకు చెందిన మెడికవర్ వైద్య సిబ్బంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ఈ శిబిరంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ముత్యాల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఎంవీఆర్ చారిటీస్ ద్వారా ఏడాది పొడవునా ఆధ్యాత్మిక కార్యక్రమాలు, ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. రాజుపేటలో నిర్వహించిన వైద్య శిబిరానికి మంచి స్పందన వచ్చిందని, సుమారు 500 మందికి వైద్య సేవలు అందించామని తెలిపారు. రోగులకు భోజన సదుపాయం కల్పించామని తెలిపారు.

వైఎస్సార్‌సీపీ నేత గంగిరెడ్ల మృతికి సంతాపం



పాయకరావుపేట : మండలంలో గల శ్రీరాంపురం గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు గంగిరెడ్ల వెంకటరమణ ఆదివారం ఉదయం స్వగృహంలో అకాల మరణం పొందారు. గంగిరెడ్ల వెంకటరమణ (72) గ్రామ సర్పంచ్‌గా, పీఏసీఎస్ డైరెక్టర్‌గా గతంలో పదవులు చేపట్టారు. వైఎస్సార్‌సీపీ ఆవిర్భావం నుంచి పార్టీకి ఎంతో సేవలు అందించారు. ప్రస్తుతం వెంకటరమణ మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్‌గా, శ్రీరాంపురం పీఏసీఎస్ డైరెక్టర్‌గా పదవుల్లో కొనసాగుతున్నారు. ఆయనకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. వెంకటరమణ కాలికి గాయం కావడంతో వారం రోజుల క్రితం విశాఖపట్నం వెళ్లి గాయానికి చికిత్స పొంది, స్వగృహంలోనే విశ్రాంతి తీసుకుంటూ ఆదివారం మృతి చెందారు. జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ చిక్కాల రామారావు శ్రీరాంపురం వెళ్లి వెంకటరమణ మృతికి సంతాపం వ్యక్తం చేశారు. ఆయన మృతి చెందడం పార్టీకి తీరని లోటు అని అన్నారు. పార్టీ మండల అధ్యక్షుడు ధనిశెట్టి బాబూరావు, జెడ్పీటీసీ లంక సూరిబాబు, ఏఎంసీ వైస్ చైర్మన్ గూటూరు శ్రీను, రాష్ట్ర మత్స్యకార కార్పొరేషన్ డైరెక్టర్ చోడిపల్లి శ్రీను, వైస్ ఎంపీపీ పల్లేల స్వామి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు వెంకటరమణ స్వగృహానికి వెళ్లి సంతాపం వ్యక్తం చేశారు.

పాడి రైతులకు అండగా విశాఖ డెయిరీ


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ రామధర్మజ తదితరులు

మాడుగుల : పాడి రైతులకు అండగా విశాఖ డెయిరీ పని చేస్తుందని ఎంపీపీ వేమవరపు రామధర్మజ అన్నారు. డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు కృషి ఫలితంగా స్థానిక పశువైద్యశాల మరమ్మతులకు మంజూరైన రూ.2.90 లక్షలతో పనులను ఆదివారం ఆయన ప్రారంభించారు. డెయిరీ డైరెక్టర్ శీరంరెడ్డి సూర్యనారాయణ మాట్లాడుతూ ఉత్తరాంధ్ర జిల్లాలో పాడి రైతుల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న సంస్థ విశాఖ డెయిరీ అని తెలిపారు. ప్రాంతీయ పశువైద్యశాల సహాయ సంచాలకులు వి.చిట్టినాయుడు మాట్లాడుతూ శిథిలమైన పశువైద్యశాల స్థితిని డిప్యూటీ సీఎం దృష్టికి తీసుకెళ్లి, నిధులకు కృషి చేసిన ఎంపీపీకి కృతజ్ఞతలు తెలిపారు. మరమ్మతు పనులు పూర్తయితే పాడి రైతులకు మరిన్ని సేవలు అందుతాయన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ ఎడ్ల కళావతి, ఉపసర్పంచ్ శ్రీనాదు శ్రీనివాసరావు, పాల సంఘం అధ్యక్షులు రావెలపూడి సూరిబాబు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

రూ.3.33 కోట్లతో రోడ్లకు శ్రీకారం


కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభిస్తున్న జెడ్పీటీసీ శారదాజానకిరాం

చీడికాడ : ఏళ్లనాటి కల డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు చొరవతో సాకారమవుతోందని జెడ్పీటీసీ లాలం శారదాజానకిరాం అన్నారు. రూ.3.33 కోట్లుతో నిర్మించనున్న మూడు గ్రామాల మధ్య లింకు రోడ్లకు ఆదివారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని తురువోలు నుంచి పాత్రినివారి కల్లాలు మీదుగా చీడికాడ శివారు కొండవీధి రోడ్డు(2.5 కి.మీ.)కు రూ.1.68 కోట్లు, తరువోలు నుంచి చొక్కాకుల వారి కల్లాలు మీదుగా తంగుడుబిల్లికి వెళ్లే రోడ్డు(1.6 కి.మీ.)కు రూ.1.65 కోట్లు మంజూరైనట్టు తెలిపారు. ఈ మూడు గ్రామాల ప్రజల తరపున సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి, డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు తురువోలు, తంగుడుబిల్లిలో రోడ్ల నిర్మాణ పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ మట్టా అప్పారావు, వైఎస్సార్ సీపీ నేతలు లాలం శివకుమార్, చొక్కాకుల కోటి, పోతల అచ్చిబాబు, బలిజి దేముళ్లు, జె.వి.రమణ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పైడితల్లమ్మ ఆలయ వార్షికోత్సవం



తుమ్మపాల: జీవీఎంసీ విలీన గ్రామం కొప్పాకలో పైడితల్లమ్మ మొదటి వార్షికోత్సవం ఆదివారం ఘనంగా జరిగింది. అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారికి పూజలు చేశారు. కుంకుమపూజలు, అభిషేకాలతో మొక్కులు తీర్చుకున్నారు. మధ్యాహ్నం భారీ అన్నసమారాధన కార్యక్రమం జరిగింది. ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో సాయంత్రం పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

నేలల యాజమాన్యం పాటించాలి

అచ్యుతాపురం(అనకాపల్లి): రైతులు పంటలు సాగు చేసే విషయంలో నేలల యాజమాన్యం పాటించాలని, రసాయన ఎరువులతో పాటు పచ్చిరొట్ట పంటలు, వర్మీ కంపోస్టును ఉపయోగించాలని నైరా వ్యవసాయ కళాశాల విద్యార్థినులు సూచించారు. ఆదివారం హరిపాలెం గ్రామంలో స్థానిక ఎరువులతో వ్యవసాయ విద్యార్థులు నేలల యాజమాన్యంపై సమూహ చర్చ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎరువుల వాడకంపై పలు సూచనలు ఇచ్చారు.

మండుటెండతో అవస్థలు

రాంబిల్లి: ఎండల తీవ్రత పెరగడంతో మండలవాసులు ఆదివారం ఇబ్బందులు పడ్డారు. ముఖ్యంగా వృద్ధులు, పిల్లలు అవస్థలు పడ్డారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు ఎండ తీవ్రత కొనసాగింది. ఎండదెబ్బకు రోడ్లు నిర్మానుష్యంగా దర్శనమిచ్చాయి. వ్యవసాయ పనుల్లో నిమగ్నమైన రైతులు ఎండ తీవ్రతతో ఉక్కిరిబిక్కిరయ్యారు. ఎండల దృష్ట్యా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని దిమిలి పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ వెంకటేష్ సూచించారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక


కశింకోటలోని డీపీఎన్ జిల్లా పరిషత్ హైస్కూల్లో సమావేశమైన పూర్వ విద్యార్థులు

కశింకోట: కశింకోటలోని డీపీఎన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం 2003–04 బ్యాచ్‌కు చెందిన టెన్త్ పూర్వ విద్యార్థులు ఆత్మీయంగా కలిశారు. పరస్పరం పలకరించుకున్నారు. యోగక్షేమాలు తెలుసుకున్నారు. పాత జ్ఞాపకాలను నెమరు వేసుకొని తన్మయం చెందారు. ఆట పాటలతో ఆనందంగా గడిపారు. తమ జ్ఞాపకాలకు గుర్తుగా ఉమ్మడిగా ఫోటో దిగారు.

మొరాయించిన జియో

మాడుగుల రూరల్ : జియో నెట్‌వర్క్ మొరాయించడంతో కె.జె.పురం గ్రామస్తులు గత పది రోజులుగా ఇబ్బందులు పడుతున్నారు. గ్రామంలోని సెల్ ఫోన్ వినియోగదార్లు ఎక్కువగా జియో వినియోగిస్తున్నారు. జియో 5జీ సేవల్ని అందుబాటులోకి తెచ్చేందుకు గాను టవరు మార్పు చేస్తుండటం వల్లే ఈ సమస్య తలెత్తినట్టు తెలిసింది. నెట్‌వర్కు సేవల్ని త్వరితగతిన అందుబాటులోకి తీసుకురావాలని గ్రామస్తులు కోరుతున్నారు.

225 మందికి వైద్య సేవలు

మాడుగుల రూరల్ : మండలంలోని డి.గొటివాడలో కేజే పురం భానోదయ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో సంగినవలస అనిల్ నీరుకొండ ఆస్పత్రి ఆదివారం నిర్వహించిన వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. శిబిరంలో కంటి, గుండె, ఇతర వ్యాధిగ్రస్తులు 225 మందిని పరీక్షించారు. వీరిలో 48 మందిని శస్త్రచికిత్సలకు ఎంపిక చేశారు. వీరిని సోమవారం అనిల్ నీరుకొండ ఆస్పత్రికి తీసుకెళ్లి, ఉచితంగా శస్త్ర చికిత్సలు నిర్వహించను న్నట్లు భానోదయ సంస్థ చైర్మన్ రాపేట రామకొండలరావు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ డి.అప్పలనాయుడు, మాజీ సర్పంచ్ హరికృష్ణ, రొబ్బ రాజు, రొబ్బ శంకర్, కోయ్యన్న వెంకటేష్, ఆస్పత్రి వైద్యులు, క్యాంప్ మేనేజర్ ఉదయ్ పాల్గొన్నారు.

కొత్తకోటలో 'గడప గడపకు' నేడు

రావికమతం : కొత్తకోట 3వ సచివాలయ పరిధిలో సోమవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో వెంకన్నబాబు ఆదివారం తెలిపారు. కార్యక్రమంలో ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ పాల్గొని ఇంటింటికీ వెళ్లి, సంక్షేమ పథకాల అమలుతీరు, ప్రజల సమస్యలు అడిగి తెలుసుకుంటారన్నారు. అన్ని శాఖల అధికార్లు, సచివాలయ ఉద్యోగులు, గ్రామ వలంటీర్లు సంబంధిత రికార్డులతో హాజరు కావాలని సూచించారు.

శరవేగంగా పూడిమడక రహదారికి మరమ్మతులు


చురుగ్గా పూడిమడక రోడ్డుకు మరమ్మతు పనులు

మునగపాక : ఎట్టకేలకు పూడిమడక రోడ్డుకు మరమ్మతు పనులు చురుగ్గా సాగుతున్నాయి. అనకాపల్లి బైపాస్ జంక్షన్ నుంచి అచ్యుతాపురం వరకు ఉన్న 14 కిలోమీటర్ల రహదారి దెబ్బతినడంతో నిత్యం రాకపోకలు సాగించేవారు ఇబ్బంది పడేవారు. సమస్యను పరిష్కరించాలని కోరుతూ ఇటీవల స్థానిక ఎమ్మెల్యే యూవీ రమణమూర్తిరాజు మంత్రి దాడిశెట్టి రాజా దృష్టికి తీసుకురావడంతో అధికారులు స్పందించారు. ప్రస్తుతం రహదారి మరమ్మతు పనులు చురుగ్గా సాగుతున్నాయి. అచ్యుతాపురం నుంచి అనకాపల్లి జాతీయ రహదారి వైపునకు పనులు జరుగుతున్నాయి. ప్రస్తుతం తిమ్మరాజుపేట జంక్షన్ వద్ద మరమ్మతు పనులు శరవేగంగా సాగుతున్నాయి. దీంతో ఈ మార్గం గుండా రాకపోకలు సాగించే వారు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మెల్యే రమణమూర్తిరాజు ప్రత్యేక చొరవ తీసుకొని రహదారి మరమ్మతులకు ముందుకు రావడంతో పలువురు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

అప్రోచ్ రోడ్డు ఏర్పాటుతో రాకపోకలకు అవకాశం


అప్రోచ్‌రోడ్డు పనులు పరిశీలిస్తున్న ఎంపీటీసీ వెంకటలక్ష్మి, ఇస్మాయిల్

మునగపాక : తోటాడ త్రిమూర్తుల ఆలయం ఎదురుగా ఉన్న రహదారికి ఇరువైపులా అప్రోచ్ రోడ్డు పనులు ఆదివారం ప్రారంభమయ్యాయి. సంబంధిత పనులను ఎంపీటీసీ కాండ్రేగుల వెంకటలక్ష్మి, వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత షేక్ ఇస్మాయిల్ సంయుక్తంగా పరిశీలించారు. అప్రోచ్ రోడ్డు నిర్మాణానికి ఎంపీపీ మళ్ల జయలక్ష్మి, ఎంపీటీసీ వెంకటలక్ష్మి రూ.6 లక్షల మేర నిధులు మంజూరు చేసిన సంగతి తెలిసిందే. ఈ అప్రోచ్ రోడ్డు పూర్తయితే 10 గ్రామాల ప్రజలు రాకపోకలు సాగించేందుకు వీలుంటుందని వారు తెలిపారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు మళ్ల మహలక్ష్మినాయుడు, కాండ్రేగుల సత్యనారాయణ, బుద్ద రవి, దొడ్డి శ్రీధర్, కాండ్రేగుల శేషు, పాలమరిశెట్టి నరేంద్ర, గ్రామశాఖ అధ్యక్షుడు బొడ్డేడ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

క్రీడలు శారీరక దారుఢ్యానికి దోహదం


కశింకోటలోని అగ్రహారం వద్ద సరుగుడు మైదానంలో మండల స్థాయి క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న ఎస్‌ఐ ఆదినారాయణరెడ్డి

కశింకోట: క్రీడలు శారీరక దారుఢ్యం పెంపొందించడానికి, మానసికోల్లాసానికి దోహదపడతాయని ఎస్‌ఐ ఎ.ఆదినారాయణరెడ్డి అన్నారు. స్థానిక అగ్రహారం వద్ద సరుగుడు మైదానంలో కశింకోట యూత్ ఆధ్వర్యంలో ఆదివారం మండల స్థాయి క్రికెట్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యువత చదువుతో పాటు క్రీడల పట్ల కూడా దృష్టి సారించాలన్నారు. క్రీడల్లో నైపుణ్యం సాధించి రాణిస్తే భవిష్యత్‌లో ఉన్నత స్థానాలకు చేరుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు. పోటీల్లో 14 జట్లు ఉత్సాహంగా వచ్చి పాల్గొన్నాయి. నాకవుట్ విధానంలో పోటీలు నిర్వహించారు. ఫైనల్‌కు చేరిన కశింకోట–ఎ, కశింకోట–బి జట్ల మధ్య రసవత్తరంగా చివరి వరకు మ్యాచ్ జరిగింది. నిర్ణీత 12 ఓవర్లకు చివరికి 72 పరుగులతో మ్యాచ్ డ్రా అయింది. దీంతో సూపర్ ఓవర్ నిర్వహించడంతో ఒక పరుగు తేడాతో ఎ జట్టు విజేతగా నిలిచింది. బి జట్టు రన్నర్‌గా నిలిచింది. విజేత జట్టుకు రూ.10 వేలు నగదు, షీల్డు, రన్నర్స్ జట్టుకు రూ.5 వేల నగదు నిర్వాహకులు అందజేశారు. కార్యక్రమంలో యూత్ ప్రతినిధులు వెలుగుల చైతన్య, పల్లా శ్రీను, బి.సాయికుమార్ పాల్గొన్నారు.